
ప్రజాశక్తి
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





పారదర్శకంగా ప్రభుత్వ సేవలు

నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వ సేవలను ప్రజలందరూ సంతృప్తి చెందేలా పారదర్శకంగా అందించేందుకు కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అన్నారు. గురువారం సచివాలయం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్సు నిర్వహించారు. కాన్ఫరెన్సుకు కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ వీసీ హాల్ నుంచి కలెక్టర్ ఆనంద్, ఎస్పి కృష్ణకాంత్ పాల్గొన్నారు. సిఎస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సుమారు 158 రకాల సర్టిఫికెట్లను వాట్సప్ ద్వారా సులభతరంగా అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఏపిపిఎస్సి ఛైర్మన్ అనూరాధ మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్షలకు తీసుకోవాల్సిన అన్ని ముందస్తు చర్యలను జిల్లా అధికారులకు వివరించారు. డిఆర్ఓ ఉదయభాస్కర్రావు, డిపిఓ శ్రీధర్రెడ్డి, డిఎంహెచ్ఓ పిడి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సుబ్బారెడ్డి, సిపిఓ నరసింహారావు, ఏపిపిఎస్సి అధికారులు, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు ఉన్నారు.




విగ్రహాల చుట్టూ వివాదాలు..!

నెల్లూరు ప్రశాంతికి పెట్టింది పేరు...కులం, మతం, ప్రాంతాలకు తావివ్వకుండా సోదరులుగా మెలిగే సంప్రదాయం. మతసామరస్యానికి ప్రతీకగా రొట్టెల పండుగ, వెంకగిరి, ముత్యాలమ్మ జాతర. ఇలా అందరూ కలిసి జరుపుకుంటున్నారు. ఇటీవల కాలంలో బిజెపి, దాని అనుబంధ సంఘాల నాయకులు విగ్రహాలతో రాజకీయాలు చేస్తున్నారు. ప్రజల మనోభావాలు, విశ్వాసాలను రెచ్చగొడుతున్నారనే విమర్శలున్నాయి. ఎలాంటి సమస్యలు లేకుండా సాగిపోతోన్న చోట హిందు ముస్లిం దేశ నాయకుల మధ్య అంతర్యాలు తీసుకొస్తున్నారు. తాజాగా సంతపేట ములుమూడి బస్టాండ్ సెంటర్లో విగ్రహాల విషయంలో ఇరుగ్రూపుల దాడులు నిర్వహించుకున్నారు. 5 రోజులుగా ఆ ప్రాంతంలో కలెక్టర్ 144 సెక్షన్ విధించారు. బుధవారం ఇరువురితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సర్దుబాటు చేశారు. గురువారం నుంచి 144 సెక్షన్ ఎత్తివేశారు. కొందరు వ్యక్తులు కావాలనే విగ్రహాలతో వివాదాలు సృష్టించడంపై సాధారణ జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

- ◆మతసామరస్యానికి విఘాతం
- ◆సంతపేటలో 5 రోజుల నుంచి ఉద్రిక్తత
- ◆కలెక్టర్ సమక్షంలో పరిష్కారం
- ◆144 సెక్షన్ ఎత్తివేత

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలో కొందరు వ్యక్తులు రాజకీయ స్వార్ధంతో వివాదాలు చెలరేగుతున్నాయి. ప్రభుత్వ విధానాల కారణంగా నిత్యావసర ధరలు రోజు రోజుకు భారీగా పెరిగిపోతున్నాయి. సామాన్య జనం జీవనమే ఇబ్బందుల్లో పడుతోంది. కనీస వేతనాలు అందడం లేదు. విద్యుత్ బిలులు భారీగా పెరిగాయి. ధాన్యానికి మద్దతు ధర లేదు. వ్యవసాయం కష్టంగా మారుతోంది. నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. జనం ఈ సమస్యలతో సతమతమవుతోంది. బిజెపి దాని అనుబంధ సంఘాలు ప్రజల మధ్య విగ్రహాల రాజకీయాలు చేస్తున్నాయి. ములుముడి బస్టాండ్ సెంటర్లో ఎన్నో ఏళ్లుగా అక్కడ స్ధానికులు స్వాతంత్ర్యపోరాట యోధులు భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుఖదేవ్ విగ్రహాలు ఉన్నాయి. దీనిని ఆజాద్ సెంటర్గా పిలుస్తారు. ప్రతి సంవత్సరం జనవరి 26, ఆగస్టు15న స్ధానికులు స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటారు. ఇటీవల ఒక విగ్రహం దెబ్బతింది. రాత్రిరాత్రికి బిజెపికి చెందిన కొందరు వ్యక్తులు ఆ ప్రాంతంలో ఏడు అడుగుల స్వామి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేశారు. గొప్పవారి విగ్రహాలు పెట్టడానికి ఎవరూ అభ్యంతరం పెట్టరు. అందుకు కొన్ని నియమ నిబంధ నలుంటాయి. రాత్రికి రాత్రి ఏర్పాటుచేయడంతో ఇరుగ్రూపుల మధ్య వివాదం తలెత్తింది. మతం, కులం రంగు పులిమారు. ఇరుగ్రూపులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. సున్నితమైన విషయాన్ని రాజకీయం చేయడంతో అధికారులు పదైదు రోజులుగా ఈ ప్రాంతంలో 144 సెక్షన్ విధించారు. ఎప్పటి నుండో ఉన్న విగ్రహాల వద్ద మరో విగ్రహం ఏర్పాటు చేసి వివాదం



ములుమూడి బస్టాండ్ వద్ద విగ్రహం ఏర్పాటు, చుట్టుపక్కల భారీగేట్లు ఏర్పాటు చేసిన దృశ్యం

సృష్టించారు. నగరంలో అనేక ప్రాంతాల్లో విగ్రహం పెట్టుకోడానికి అవకాశం ఉన్నప్పటికీ అక్కడే కావాలనే వివాదం చెలరేగడంతో హిందూ, ముస్లిం అంశాన్ని తీసుకొచ్చారు. గత నెల 28 వతేదీ అయ్యప్పగుడి సెంటర్ ప్రాంతంలో మాలకొండారెడ్డి నగర్లో ఓ ప్రాంతంలో విగ్రహం లభించింది. స్ధానిక ప్రజలు అక్కడకు వెళ్లి పూజలు నిర్వహించారు. అది స్ధానిక ప్రజల విశ్వాసం. ఇంతలోనే బిజెపి, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు అక్కడకు వెళ్లి నానా హంగామా సృష్టించారు. అన్యమతస్థులు కలిసుండే అక్కడ విగ్రహ రాజకీయం చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయం అక్కడ ప్రజల్లో నెలకొంది. కలెక్టర్ జోక్యం చేసుకుని, ఆర్డిఒ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి, ప్రస్తుతం వివాదానికి ఫుల్స్టాప్ పెట్టారు. అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రజల్లో అధికారులు విగ్రహాల వివాదాలు పెద్ద సమస్యగా మారినట్లు తెలుస్తోంది.

కలెక్టర్ చొరవ 144 సెక్షన్ తొలగింపు..!

నగరంలోని ములుమూడి బస్టాండ్ సెంటర్లో విగ్రహాల వివాదం విషయంలో కలెక్టర్ ఒ. అనంద్ చొరవ తీసుకున్నారు. బుధవారం రాత్రి బిజెపి, టిడిపి.సిపిఐ నాయకులతో కలెక్టరేట్లో సమావేశమయ్యారు. అక్కడ చోటు చేసుకున్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎప్పటి నుంచో ఉన్న విగ్రహాల మధ్య వివాదాలు సృష్టించేలా విగ్రహం ఏర్పాటు చేశారని స్ధానికులు కలెక్టర్కు వివరించారు. బిజెపి నేతలు తమ విగ్రహం అక్కడ నుంచి తీసే ప్రశ్నేలేదని, మొండికేసినట్లు తెలిసింది. వివాదం పెద్దది కాకుండా ప్రస్తుతం ఉన్న స్వామి వివేకానంద విగ్రహాన్ని అక్కడే ఉంచి, గతంలో ఉన్న విగ్రహాలు ఏడు అడుగులు ఉండేలా చర్యలు తీసుకుంటామని, మున్సిపాలిటీ, ప్రభుత్వమే వీటి నిర్వహణ చూసుకుంటుందని స్పష్టం చేసినట్లు తెలిసింది. మరోమారు విగ్రహాల పేరుతో నగరంలోని ప్రశాంత వాతావరణానికి విఘాతం సృష్టించొద్దని హెచ్చరించినట్లు తెలిసింది. గురువారం ఆర్డిఒ, డిఎస్పి నేతృత్వంలో బిజెపి , సిపిఐ నుంచి చెరో ఐదు మందితో శాంతికమిటీ ఏర్పాటు చేశారు. ఇరువురు చేత సంతకాలు పెట్టించుకున్నారు. గురువారం నుంచి అక్కడ విధించిన 144 సెక్షన్ను ఎత్తివేశారు. వివాదం సర్దుబాటు కావడంతో స్ధానిక ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

కార్పొరేట్ శక్తులకు కేంద్రం దాసోహం

కేంద్ర బడ్జెట్కు వ్యతిరేకంగా వామపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు

ప్రజాశక్తి-నెల్లూరు :బిజెపి ప్రభుత్వం ఈనెల 1న పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ప్రజా ఉపయోగకర కేటాయింపులు లేవని, దేశ సంపదను, వనరులను, ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే విధంగా ఉన్నాయని, ఇది ప్రజలకు నష్టదాయకమైన చర్య అని పేర్కొంటూ వామపక్షాల ఆధ్వర్యంలో నగరంలో నిరసన ర్యాలీ, ధర్నా చేపట్టారు. గురువారం వామపక్షపార్టీల ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ నుండి వి ఆర్ సి సెంటర్ వరకు నిరసన ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టి బడ్జెట్లో రైతాంగానికి, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికులకు నిధులు కేటాయింపులో కోత విధించడం దారుణమన్నారు. ఇప్పటికే గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కార్మికులకు వేతన బకాయిలు ఉన్నాయని, వాటిని చెల్లించే ఆలోచన చేయకుండా కోత విధించడం సరికాదన్నారు. రాష్ట్రం విడిపోయే సమయంలో ఏపికి ప్రత్యేక హోదా ఇస్తామని నమ్మబలికిన కేంద్రం నేటికి హోదా ప్రకటించలేదన్నారు.ఈ బడ్జెట్కు వ్యతిరేకంగా ఈ నెల 14వ తేది నుంచి 20వ తేది వరకు దేశ వ్యాప్తంగా వామపక్షపార్టీలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు రాంబాబు, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు నర్సింహులు పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో దేశానికి ప్రజలకు ఉపయోగపడే కేటా యింపులు చేయలేదన్నారు. బిజెపి అనుసరిస్తున్న దుర్మార్గపు చర్యలను గుడ్డిగా తెలుగుదేశం,జనసేన, వైసీపీలు సమర్ధించడం విచారకరమన్నారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, నాయకులు జి నాగేశ్వర రావు, పి సూర్యనారాయణ,కాయంబు శ్రీనివాసులు,ఆంజనేయులు, కొండా ప్రసాద్ మాలకొండయ్య, నజీర్, అరిగెల రమమ్మ సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు

కేంద్ర బడ్జెట్కు వ్యతిరేకంగా సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గుడ్లూరులో రెవెన్యూ కార్యాలయం దగ్గర నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీ సభలో సిపిఎం గుడ్లూరు మండలం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. సిపిఎం కార్యదర్శి లు కొట్టే వెంకయ్య గుత్తి మల్లికార్జున రైతు సంఘం నాయకులు దామ కష్ణయ్య కొప్పులు నారాయణ పూసల పాలయ్య తిరుపాలు మహిళా సంఘం నాయకురాలు శంకర విజయలక్ష్మి పొందూరు కొండమ్మ సీతారాం బాలకోటయ్య బీరకాయల వెంకటేశ్వర్లు ఎస్కే షరీఫ్ సిపిఎం సీనియర్ నాయకులు మద్దిశెట్టి జాలయ్య ఆంధ్ర ప్రజా నాట్యమండలి నాయకులు పాలకీర్తి నాగేశ్వరరావు ఉన్నారు.



నెల్లూరులో వామపక్షాల నిరసన ర్యాలీలో నాయకులు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : కేంద్రం బడ్జెట్ కార్పొరేట్ సంపన్న వర్గాలకు వరాలు, కార్మికులు వ్యవసాయ కూలీలు పేదలకు భారాలు వేసేటట్లుగా ఉందని సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ విమర్శించారు. గురువారం వలేటివారిపాలెం మండల కేంద్రంలోని తహసీల్దార్ ఆఫీస్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పై నిరసన కార్యక్రమం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంపన్న వర్గాలకు మాత్రమే వరాలు ఇచ్చేటట్లుగా, పేదలు,వ్యవసాయ కూలీలు, కార్మికులకు భారాలు వేసే విధంగా నష్టం చేకూర్చే విధంగా ఉందని జివిబి కుమార్ విమర్శించారు. అనంతరం తహసిల్దార్ ఎస్.కె అబ్దుల్ హమీద్ కి వినతి పత్రం ఇచ్చారు.సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులు జీవీబీ కుమార్, సాదు చెన్నకేశవులు, దార్ల మాధవరావు, పి నాగార్జున, వీరభద్రయ్య, బ్రహ్మయ్య ఉన్నారు.



గుడ్లూరులో..



వలేటివారిపాలెంలో..

మాజీ సిఎం జనార్ధన్రెడ్డికి నివాళి

నెల్లూరు : నగరంలోని స్థానిక ఇందిరా భవన్లో పిసిసి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి బాల సుధాకర్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి 90వ జయంతి వేడుకలు నిర్వహించారు ఆయన చిత్రపటానికి మాలలు వేసి నివాళులర్పించారు తదనంతరం పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సురేష్ బాబు, అల్లావుద్దీన్, ముదిగొండ శ్రీనివాసులు, గణేష్, సుబ్బారావు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ 'ఇంటూరి'కి అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : ఎన్నో ఏళ్లుగా రైతులు పడుతున్న కష్టాలకు పరిష్కారం చూపిన ఎంఎల్ఎ ఇంటూరినాగేశ్వరరావుకి తెలుగు యువత నాయకుడు మరిపూడి మహేంద్రకతజ్ఞతలు తెలిపారు. మండలంలో దాదాపు 1,800 ఎకరాలకుపైగా భూమిని గర్భ కంద్రికగా అధికారులు నమోదు చేసి రైతులకు ఎలాంటి ఉపయోగ లేకుండా ఇబ్బందులు పాలు చేశారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో సమస్యను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు..ఇక్కడికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చిన సందర్భంగా గర్భ కంద్రిక భూములు వల్ల రైతులు పడుతున్న బాధలను ముఖ్యమంత్రి సమక్షంలో ఇంటూరి ప్రస్తావించారు. సమస్య పరిష్కరించాలని సిఎంని అభ్యర్థించారు. దీంతో పరిష్కారం లభించింది.

ఉద్యోగాలకు 'ప్రకాశం' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : గత రెండు రోజులుగా ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో విప్రో కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఫైనలియర్ విద్యార్థులు 24 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వెల్లడించారు. కార్పొరేట్ కంపెనీలలో నియామకాలు సంక్షోభం నెలకొన్న తరుణంలో విప్రో లాంటి మల్టీ నేషనల్ (ఎం యన్సి) కంపెనీ తమ కాలేజీలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించడం కాలేజీ సమర్ధతకు తార్కాణమని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఫైనలిఇయర్ విద్యార్థులకు 3 పర్యాయాలు విప్రో ప్రాంగణ ఎంపికలకు రావడం తమ కాలేజీ పట్ల వారికున్న విశ్వాసానికి కతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్లేస్మెంట్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు సాహిత్య, సాయి భరద్వాజ్, సహాయకులు సుమలత, స్పందన పాల్గొన్నారు. కాలేజీ అకడమీక్ ఇన్చార్జి ఎస్.ఎన్.మీరావళి జి.ప్రసాద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

మీటర్కు నగదు చెల్లించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకంలో వినియోగదారులు విద్యుత్ శాఖకు చెల్లించాల్సింది మీటర్కు మాత్రతమేనని విద్యుత్ శాఖ ఎస్ఇ వి.విజయన్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. సింగల్ ఫేస్ మీటర్(4 కిలో వాట్స్ వరకు)కు అయితే రూ 3,600/-, త్రీ ఫేస్ మీటర్ కు(14 కిలో వాట్స్ వరకు)అయితే రూ. 5,605 /- సి.టి. మీటర్ కు(15 కిలో వాట్స్ నుండి 37.5 కిలో వాట్స్ వరకు)అయితే రూ 8,306/- మాత్రమే చెల్లించా లన్నారు. వినియోగదారుడు సోలార్ విద్యుత్ కొరకు వెబ్ సైట్ లో నమోదు చేసుకున్న తరువాత వెండర్ సెలక్షన్ ఉంటుందని, ఎంత మంది వెండర్స్ ఉన్నారో వారి అందరి లిస్ట్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంటుందన్నారు. వెండర్ సెలక్షన్ అయిన తరువాత వెండర్ మీకు సోలార్ పలకలు సామాగ్రి ఏర్పాటు చేస్తారన్నారు. ఈ మొత్తం పక్రియ లో విద్యుత్ సంస్ధ కు ఎటువంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. విద్యుత్తు సంస్థ అధికారులు కాని,సిబ్బంది కాని ప్రత్యక్షం గా కాని పరోక్షంగా కాని ఎటువంటి సంబంధం లేదన్నారు.

'కాకాణి'తో 'బుర్రా' భేటి

ప్రజాశక్తి-కందుకూరు : వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్రెడ్డిని గురువారం మాజీ ఎంఎల్ఎ కందుకూరు నియోజకవర్గం వైసిపి ఇన్ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసారు. కందుకూరులో పార్టీ సరిస్థితి గురించి చర్చించుకున్నారు.



వైసిపి శ్రేణులతో సమావేశం

బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం వైసిపి కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. వివిధ సమస్యలపై చర్చించారు.

విద్యా రంగ సమస్యలకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర వ్యాపితంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్యు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నగరంలోని విఆర్సి సెంటర్లో పిడిఎస్యు నాయకులు ఆందోళన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన హామీలల్లో భాగంగా అమ్మ ఒడి. విద్య దీవన వసతి దీవెన. పథకాలను అమలు చేయాలని.జిఒ నెంబర్ 77 రద్దుచేసి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లో రియంబర్స్మెంట్ విడుదల చేయాలని. గత ఎనిమిది నెలలుగా. సంక్షేమ హాస్టల్లో మెస్ బిల్లులు . విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఎం సునీల్. కార్యదర్శి ఎస్కె షారుక్. నగర అధ్యక్ష కార్య దర్శులు. కె ఆశీర్వాదం. మస్తాన్. నవీన్. తేజ. హర్ష లోకేష్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక 23వ డివిజన్ పరిధిలోని సుందరయ్యకాలనీ, ఏ,బి,ఈ బ్లాకుల్లో, మౌర్యనగర్, శిరోమణినగర్, ఆటోవర్కర్స్ కాలనీ, చలపతి నగర్ తదితర ప్రాంతాలకు తాగునీరు సరఫరా సమస్యకు పరిష్కారం చూపించాలంటూ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆ డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి ఒంగోలు సుధీర్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టారు. సిపిఎం శాఖ కార్యదర్శి ఒంగోలు సుధీర్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుంచి తమ ప్రాంతానికి తాగునీటి సరఫరా సక్రమంగా లేదని, కార్పొరేషన్ కుళాయిలల్లో కలుషితమైన నీరు సరఫరా అవుతున్నాయని, ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి తమ డివిజన్కు ప్రతి నిత్యం రెండు పూట్ల తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మేయర్కు వినతిపత్రం అందజేశారు. సిపిఎం నాయకులు వీర్ల శ్రీనివాసులు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



వరి ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :వరి ధాన్యానికి కేంద్రం ప్రకటించిన మద్దతు ధర సాధన కోసం రైతులు కదలి రావాలని ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా పేర్కొన్నారు. ఈ నెల 22న మధ్యాహ్నం 3 గంటలకు చల్లో నెల్లూరు కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం తోటపల్లిగూడూరు మండలం నరుకూరులో కరపత్రాలు పంపిణీ చేశారు. రాజా మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించినటువంటి మద్దతు ధర పుట్టి ఒక్కింటికి 19,720 ధర కన్నా తగ్గించి మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులు కౌలు రైతులు అపారమైన నష్టాల పాలవుతున్నారన్నారు. ఆయన తెలిపారు. ప్రభుత్వం తక్షణం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర కన్నా క్వింటాలు ఒక్కింటికి 500 రూపాయలు చొప్పున ప్రభుత్వం బోనస్ గా ఇచ్చి రైతులను ఆదుకోవాలని రాజా డిమాండ్ చేశారు. ఆటో యూనియన్ సహాయ కార్యదర్శి వెంకట శేషయ్య, కమిటీ సభ్యులు గణేష్, భాష, ఇలియాజ్,, బాబు, సుబ్బయ్య, రమణయ్య, కామేష్, రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు తులసమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

అంగన్వాడీలకు శిక్షణ



ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరులోని జిల్లా ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహి స్తున్న శిక్షణ తరగతులు మూడో రోజుకు చేరిన సందర్భంగా విద్యార్థుల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన సూచనలు గురించి గురువారం తెలిపారు.బోధకులు టి చంద్రశేఖర్ కే విజయ్ కుమార్ తెలియజేశారు పాఠశాల హెచ్ఎం రామ్మోహన్ ఆరా మంది అంగన్వాడి కార్యకర్తలు ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు :తోటపల్లిగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ వేణుగోపాలరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ ప్రాధాన్యతను వివరించారు. రెండు విడతలుగా ఆరు రోజులపాటు ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వేణుగోపాల్ రెడ్డి చెప్పారు. ఐసీడిఎస్ సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సామాజిక అంశాలపై అవగాహన

ప్రజాశక్తి- కందుకూరు

కళాశాల విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ సందర్భంగా కందుకూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో నారాయణ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు గురువారం నిర్వహించారు. కందుకూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి సంపత్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై సమాజంలో జరుగుచున్న సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సీనియర్ న్యాయవాది పోకూరి కోటయ్య మాట్లాడుతూ సమన్యాయం గురించి మాట్లాడారు. లోకదాలత్ సిబ్బంది కోటేశ్వరమ్మ, కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ నాయుడు, లెక్చరర్ చందు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ న్యాయవాది పాకూరి కోటయ్య

గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

కలెక్టర్ ఒ ఆనంద్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్సి) గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ విసి హాలులో గ్రూప్-2 పరీక్షల కోఆర్డినేషన్ అధికారి, కందుకూరు సబ్ కలెక్టర్ టి శ్రీపూజ, డిఆర్ఒ ఉదయభాస్కర్రావుతో కలిసి పరీక్షల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించాచరు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23న జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కోవూరు మండలం గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల, నగరంలోని వి.ఆర్. పిజి స్టడీస్, ధనలక్ష్మిపురంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, వెంకటాచలం సమీపంలోని క్యూబా ఇంజినీరింగ్ కళాశాల, అపోలో హాస్పిటల్ సమీపంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల, కలివెలపాలెం, ధన లక్ష్మిపురంలోని నారాయణ ఇంగ్లీషుమీడియం స్కూల్, రామలింగాపురంలోని జగన్స్ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ఏడు పరీక్షా కేంద్రాలకు ఏడుగురు లయజనింగ్ అధికారులను నియమించినట్లు చెప్పారు. మొత్తం జిల్లాలో 4,102 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ఒపి) ప్రకారం పరీక్షలను పక్కాగా నిర్వహించాలన్నారు. పరీక్షల సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, సిసి కెమెరాల ఏర్పాటు మొదల్కెన మౌలిక వసతులు, భద్రతాల చర్యలు సక్రమంగా ఉండేలా పరీక్షా కేంద్రాలను వ్యక్తిగతంగా పరిశీలించాలని సూచించారు. 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. సెల్ఫోన్లను పరీక్షా కేంద్రంలోని డిపాజిట్ కేంద్రంలో డిపాజిట్ చేయాలన్నారు. ఏపీపీఎస్సి అసిస్టెంట్ సెక్రటరీ కష్ణవేణి, సెక్షన్ అధికారులు అంజన, ఆర్.వి.రమణ, పరీక్షల లయజనింగ్ అధికారులు శ్రీధర్రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, చీఫ్ సూపరింటెండెంట్లు ఉన్నారు.



అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఆఫ్ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో కార్పొరేషన్లో పనిచేస్తున్న కార్మికులందరినీ కూటమి ప్రభుత్వం ఫర్మినెంట్ చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం నగరంలోని పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన, ధర్నా చేపట్టారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో టిడిపి, జనసేన నాయకులు ఆప్కాస్ విధానంలో పనిచేస్తున్న కార్మికులకు తీయ్యటి మాటలు చెప్పాయన్నారు. అధికారంలోకి వచ్చిన అనంతరం ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసి ప్రయివేట్ ఏజన్సీలకు, కాంట్రాక్టర్లుకు అప్పగించే విధంగా మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు. ఇది సరైన చర్య కాదని ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఖండిస్తుందన్నారు.మోడీ డైరెక్షన్లో ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి కలిసి ఆప్కాస్ ఉద్యోగులకు అన్యాయం చేయడం తగదని,పట్టణ సంస్కరణల పేరుతో కార్మికుల హక్కులను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కాలరాస్తున్నారన్నారు. ఔట్సోర్సింగ్ ఏజన్సీ ప్రభుత్వఆధీనంలో నడిచే ఆప్కాస్ను రద్దు చేయాలని నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమన్నారు.40 నుంచి 50 సంవత్సరాల నుంచి వీరి సేవలకు గుర్తింపు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలనుండి పనిచేస్తున్న ఉద్యో గులను పర్మినెంట్ చేయకపోగా ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించడం సిగ్గుచేటన్నారు.



నిరసన తెలుపుతున్న కార్మికులు

ఇంటూరి సౌజన్య జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో గురువారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య జన్మదిన వేడుకల సందర్భంగా మహిళా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించి సౌజన్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటూరి సౌజన్య పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల పాఠశాల నందు నెల్లూరు జిల్లా టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గుర్రం మాల్యాద్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, నాయకులు ముచ్చు శీను, భవనాసి వెంకటేశ్వర్లు, మహిళా నాయకులు ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, ద్రాక్షాయని ఉన్నారు.

అన్న క్యాంటీన్లో..

ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గురువారం అన్న క్యాంటీన్లో టిడిపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు మాట్లాడారు. నెల్లూరు టెలికం బోర్డు మెంబర్ గుర్రం మాల్యాద్రి సతీమణి రాజ్యలక్ష్మి, తెదేపా సీనియర్ నాయకులు వడ్లమూడి సురేష్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లో మూడు పూట్ల ఉచిత భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ముచ్చు శ్రీను, చుండూరి ప్రసాద్, కొత్తూరు సుధాకర్, సిహెచ్ కొండయ్య, రఫీ, సాయి, బెజవాడ ప్రసాద్, చిలకపాటి మధు ఉన్నారు.



అన్న క్యాంటీన్లో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

పాఠశాలకు పరికరాలు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలకు పరికరాలు , విద్యార్థులకు సైకిళ్లను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కందుకూరు రీజన్ వారు గురువారం పంపిణీ చేశారు. సిఎస్ఆర్ ఆక్టివిటీ కింద కందుకూరు జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ కు వాటర్ ప్లాంట్ ,కంప్యూటర్లు ,కుర్చీలు, ప్రింటర్లు, మరమ్మత్తులు నిమిత్తం మొత్తం అక్షరాల ఆరు లక్షల రూపాయలు విలువైన వస్తువులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ పటేల్ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఎంపీయుపి స్కూల్ పెంట్రాల బాలికలకు సైకిల్స్ డిస్ట్రిబ్యూషన్ చేయటం పై స్కూల్ హెచ్ఎం ద్వారకామయి సిబ్బంది బ్యాంకు వారికి కతజ్ఞతలు తెలిపారు. రీజనల్ మేనేజర్ కే సూర్యప్రకాష్, మేనేజర్ హెచ్ఆర్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

ఇంటింటా సర్వే ప్రారంభం

ప్రజాశక్తి -సైదాపురం : నేటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిఫోర్, సర్వే మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రారంభించినట్లు ఎంపిడిఒ పురు షోత్తమ శివకుమార్, తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదరికాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రూపొందించిన స్వర్ణాంధ్ర 2047 లో భాగంగా ప్రతి గ్రామంలో అట్టడుగున ఉన్న నిరుపేదలను గుర్తించడం జరుగుతుందని ఈ సర్వే జరుగుతుందన్నారు.

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్

గుడ్లూరు మండలంలోని పూరేటిపల్లి గ్రామంలో జరుగుతున్న పి 4 సర్వేను ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. దిగువ తరగతి ప్రజలను గుర్తించి వారిలో నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఈ సర్వే దోహదపడుతుందన్నారు.

రైతుల క్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-కోవూరు: ఆరుగాలం కష్టించి పనిచేసిన రైతులకు సరైన గిట్టుబాటు ధర అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు.. స్థానిక శాంతినగర్లో ఉన్న పడుగుపాడు సహకార పరపతి సంఘంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో మరో 15 రోజుల్లో వరికోతలు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ నేపథ్యంలో రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం చెప్పిన గిట్టుబాటు ధర కల్పించేందుకే కోవూరు నియోజకవర్గ పరిధిలో 40 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన ధాన్యానికి మిల్లర్లు కూడా సహకరించి ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సెంట్రల్ బ్యాంక్ సిఇఒ శ్రీనివాసులు, జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, కోవూరు నీటి సంఘం అధ్యక్షుడు అత్తిపల్లి శివారెడ్డి, సొసైటీ సిఇఒ గోవర్ధన్‌రెడ్డి, మల్లారెడ్డి, ఎంపిడిఒ శ్రీహరిరెడ్డి, తహశీల్దార్ నిర్మలానందబాబా, మండల వ్యవసాయాధి. కారిణి ఇందిరావతి, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తాం

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల పరిధిలోని గుడినరవ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ఫిబ్రవరి 14వ తేదీ నుండి రైతు సేవ కేంద్రంలో ప్రారంభించడం జరిగిందని ధాన్యం పండించిన రైతులకు గిట్టుబాటు ధర అందుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం గుడినరవ గ్రామంలో ఆయన రైతులు అవగాహన కల్పించారు. మండలంలో రైతులు అవసరాలకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు ధరలు తగ్గుతున్నాయని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కొనుగోలు కేంద్రాలు వద్ద ధాన్యం అమ్ముకోవాలి అంటే ఈ పంట నమోదు తప్పనిసరిని ప్రతి రైతు ఈ పంట నమోదు ఈ కేవైసీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటీ సీఈవో పోలయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-సంగం: స్థానిక పొదుపు కార్యాలయం లో ఎంపిపి పద్మావతమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ షాలెట్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ కు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన అభివృద్ధి పై అధికారులు శాఖల వారీగా వివరించారు. పలువురు సర్పంచ్ లు, ఎంపిటిసిలు తమ గ్రామ పరిధిలోని సమస్యల గురించి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి రావుల లక్ష్మీ, సర్పంచ్ లు, ఎంపిటిసిలు, డిప్యూటీ తహశీల్దార్ సంధ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిసి రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల పరిధిలోని అనుమసముద్రం గ్రామపంచాయతీ ఇటీవల మంజూరైన సిసి రోడ్లకు శంకుస్థాపన టిడిపి మండల నాయకులైన పులిమి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఈ సిసి రోడ్లు ప్రారంభించే సమీపంలో గల బిసి బాలుర వసతి గృహం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లే దారిన పోవాలంటే నానా అవస్థలు అటు రోగులు, ఇటు స్కూల్ పిల్లలు, ఎన్నో ఏళ్ల నుంచి నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఇటీవల పలు పత్రికలలో మీడియాలో వచ్చిన కథనాలను, దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డికి తెలియ పరచడంతో ఆయన స్పందించి వెంటనే ఆ దారిన సీసీ రోడ్లు నిర్మించాలని, శాంక్షన్ ఆర్డర్ ఇవ్వడంతో పనులను ప్రారంభించామన్నారు. ఈ పనులను అత్యంత తొందరగా పూర్తి చేస్తామని మీడియా ముఖంగా తెలియజేశారు. ఇలా ప్రతి విషయాన్ని తెలియజేస్తూ ఉన్న మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులు మాతృ భాషలో పట్టు సాధించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా భాషోత్సవాల లో భాగంగా విద్యాలయంలో ప్రధానోపాధ్యాయుడు ఎం. భాస్కర్ రావు ఆధ్వర్యంలో పద్యాలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు అధికారి డి వెంకటసుబ్బయ్య విచ్చేసి మాట్లాడుతూ యునెస్కో 1999 ఫిబ్రవరి 21 న అంతర్జాతీయ మాతృభాష దినంగా ప్రకటించిందన్నారు. 2000 ఫిబ్రవరి 21 నుండి ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారన్నారు. ఈ పాఠశాల కు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ద్వారా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఎం. భాస్కర్ రావు పాఠశాల అభివృద్ధిని చూసి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధి. కారులు బి. తిరుపాలు, ఆర్ మురళీధర్, ఉపాధ్యాయులు హరీష్, కిరణ్, సోమేశ్వర రావు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావు

పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహణ ఉండాలి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.బాలరాజు పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ ప్రాంగణంలో ఆత్మకూరు డివిజన్ స్థాయిలోనే తొమ్మిది మండలాలలో గల ప్రధానోపాధ్యాయులకు రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్, కేజి బివిలకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై ఓరియంటేషన్ నిర్వహించడం జరిగింది. ఈ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ బాలరాజు ప్రారంభించారు. అనంతరం పదవ తరగతి పరీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహణ ఉండాలని సూచించారు. ఏమాత్రమూ అలసత్వం వద్దని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి తో పాటు తొమ్మిది మండలాల ఎంఇఒలు, డివిజన్లోని 77 పాఠశాలల నుండి ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.


మ ఆట్లాడుతున్న డిఇఒ

ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

ప్రజాశక్తి-కావలి

పాఠశాల సిబ్బంది రిటైర్డ్ అయిన వెంటనే ఖాళీ అయిన పోస్టులను భర్తీచేయక, ఎయిడెడ్ విద్యావ్యవ స్థను నిర్లక్ష్యంతో కుంటుపడేలా చేయడం తీవ్ర విచారకరమని విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలకొండ శారద పేర్కొన్నారు. ఒకనాడు కళకళలాడి, స్వర్ణోత్స వాలు జరుపుకున్న చరిత్రగల విశ్వోదయ వంటి ఎయిడెడ్ విద్యాసంస్థలు నేడు వెలవెల పోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. 1955 లో విశ్వోదయ బాలికల ఉన్నత పాఠశాల అత్యధిక సంఖ్యలో విద్యార్థులతో కిక్కిరిసి పోవడంతో 1958 లో బైఫర్కేట్ చేయబడి విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల ఏర్పడింది. స్కూల్ స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన చరిత్రగల పాఠశాల 1951లో డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డిచే స్థాపించబడిన విశ్వోదయ సంస్థకు అనుబంధంగా ఉన్న విశ్వోదయ బాలుర, బాలికల ఎయిడెడ్ పాఠశాలలు-జూనియర్ - డిగ్రీ కళాశాలల్లో కూడా ఉద్యోగ విరమణతో ఖాళీ అయిన బోధన-, బోధనేతర సిబ్బంది భర్తీలను పూర్తిచేయకపోవడంతో పేద బడుగు బలహీన వర్గాల వారి పిల్లలకు తీవ్రనష్టం కలిగుతుందన్నారు. బడ్జెట్ సమావేశాల్లో ఈ ప్రతిపాదన చేయాలని కావలి శాసనసభ్యులు దగుమాటి కృష్ణా రెడ్డికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

ధాన్యానికి మద్దతు ధర కల్పించాలి


బుచ్చిరెడ్డిపాళెంలో


ఎఎస్‌పేటలో


ఇందుకూరుపేటలో


అనంతసాగరంలో

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన కనీస మద్దతు ధర కూడా లభించకపోవడంతో ఈనెల 22వ తేదీన చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర వ్యవసాయ రైతు సంఘం అధ్యక్షుడు పులిగండ్ల శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు కోరారు. మండలంలోని కాగులపాడు పంచాయతీ పరిధిలోని బాపనపాడు నుంచి గురువారం ప్రచార రథం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన 19720 కనీస మద్దతు ధరలను కూడా మిల్లర్లు మరియు దళారులు రైతుల నుంచి కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రబి వరి సాగు కోతలు ప్రారంభం కావడంతో మిల్లర్లు దళారులు చెప్పిందే రేటుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని దీనివల్ల చిన్నా సన్నకారు రైతులతో పాటు కౌలు రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దష్టిలో ఉంచుకొని ఈనెల 22వ తేదీ చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వెంకమ రాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన కనీస మద్దతు ధర అయినా 19,720 రూపాయలకు కూడా రైతుల నుంచి కొనుగోలు చేయడం లేదని కేవలం 18 వేల లోపు మాత్రమే పుట్టు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని ఆవేదన చెందారు. ఎకరాకు 35 వేల నుంచి 40 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని, కౌలు రైతులకు మరింత ఎక్కువ ఖర్చవుతుందని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర దక్కేందుకు ఈనెల 22వ తేదీన చేపట్టిన కలెక్టరేట్ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్ర మంలో మండల నాయకులు గండవరపు శ్రీనివాసులు, పుత్తేటి మల్లికార్జున కోరికల బుజ్జయ్య, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: వరి ధాన్యనికి మద్దతుధర సాధించుకునేందుకు 22న తహశీల్దార్ కార్యాలయం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు జరుగు పాదయాత్రను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు మైపాటి కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. గురువారం సిపిఎం నేతృత్వంలో మండలంలో విస్తృతంగా ఆటో ప్రచారం రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, సిఐటియు మండల కమిటీల ఆధ్వర్యంలో ప్రచార జాత నిర్వహించారు. ఈ ప్రచార జాతను ఉద్దేశించి సిఐటియు నాయకులు కోటేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించినటువంటి మద్దతు ఒకపుట్టిధర 19720 రూపాయలు ధర కన్నా తగ్గించి ఈరోజు మిల్లర్లు కొనుగోలు చేస్తున్నార న్నారు. అందువల్ల రైతులు కౌలు రైతులు అపారమైన నష్టాల పాలవుతు న్నారు. ప్రభుత్వం తక్షణం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర అన్న ఒక క్వింటాకు 500 రూపాయలు చొప్పున ప్రభుత్వం బోనస్ గా ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. కనీస మద్దతు ధర సాధనకు 22వ తేదీ ఉదయం 8 గంటలకు ఇందుకూరుపేట తహశీల్దార్ కార్యాలయం నుండి నెల్లూరు కలెక్టరేట్ వరకు జరుగు పాదయాత్రలో రైతులు, ప్రజలు, వ్యవసాయ కార్మికులు ,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సిద్ధవరపు ప్రభాకర్ రెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు వెన్ను వేణు, సిఐటియు నాయకులు శివ, నరసింహులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాము, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని గ్రామాలలో రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక, సిఐటియు ఆధ్వర్యంలో రైతులు పండించిన వరి ధాన్యా ని కి మద్దతు ధర పెంచాలని కోరుతూ ఆటో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ మన జిల్లాలో వరికోతలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రారంభంలోనే కనీస మద్దతు ధరకంటే పుట్టికి రూ. 3వేలు తగ్గించి వ్యాపారస్తులు, దళారులు కుమ్మక్కై కొనుగోలు చేస్తున్నారు. వరి కోతలు ముమ్మరం తరువాత ధర ఇంకా పతనమై రైతులు తెగనమ్ముకోవాల్సి వస్తుందన్నారు. రాష్ట్రంలో క్వింటా ధాన్యం పండించేందుకు రూ 3వేలు ఖర్చుఅవుతుండగా పెరిగిన ఖర్చులను దృష్టిలో పెట్టుకోకుండా పుట్టికి రూ 19,720లు ప్రకటించడం దుర్మార్గం. రైతు పండించిన వరి ధాన్యా ని కి మద్దతు ధర పెంచాలని కోరుతూ ఫిబ్రవరి 22 శనివారం మధ్యాహ్నం 3గంటలకు ఏబిఎం కాంపౌండ్ నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నా లో రైతులు, వ్యవసాయ కార్మికులు ,కౌలు రైతులు , ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, రైతు సంఘం నాయకులు డాక్టర్ సుబ్బా రాయుడు, ఉప్పలపాడు మస్తాన్, వేము పెంచలయ్య, గాడి సుధాకర్, సత్తార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: ఈనెల మధ్యాహ్నం మూడు గంటలకు నెల్లూరులో ఏ బీ ఎం గ్రౌండ్ వద్ద నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ధాన్యానికి మద్దతు ధర కోసం జరిగే ప్రదర్శనలో పాల్గొనాలని సిపిఎం మండల నాయకులు గంటా లక్ష్మీపతి, మొగల్‌నిస్సార్ అహ్మద్ పాల్గొని మాట్లాడారు. గతంలో పాలకవర్గాలకు చెందిన జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు రైతులు పండించిన పంటను చివరి గింజదాకా కొంటామని నామమాత్రపు ప్రకటనలే చేశారు. ఆచరణలో సాధ్యం కాలేదన్నారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా అదే పందాలో అడుగులేస్తుంది తప్ప, రైతులకు సంబంధించి, సుదీర్ఘ ఆలోచన చేయడం లేదన్నారు. కాబట్టి ఇకనైనా మేల్కొని జిల్లాలో పండిన వరి ధాన్యం మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే, కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. కార్డులు లేని వాస్తవ కౌలు రైతులకు ,ఈ క్రాప్ నమోదు కాని రైతులు ధాన్యం అమ్ముకోవడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి, ధాన్యాన్ని రైతులు తోలుకొని పోయే విధానానికి స్వస్తి పలకాలని, తేమ, మట్టి పెళ్ళలు, తాలు ఉన్నాయని సాకుతో ఎక్కువ తరుగు తీసుకునే మిల్లర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. చాలినన్ని గోతాలు అందుబాటులో ఉంచాలని, రైతులకు గోతాల బిల్లులను వెంటనే చెల్లించా లన్నారు. ఏ గ్రామాల్లో ఎన్ని కొనుగోలు కేంద్రాలు పెట్టారో, మండల కేంద్రాలలో ప్రకటించాలని ఈ సందర్భంగా తెలియ జేశారు. కార్యక్రమంలో నాయకులు అస్లాం, సలాం, ఖాజా రహమతుల్లా, సిఐటియు నాయకులు గయాజ్, దిలియాస్ పాల్గొన్నారు.

ఇది..ప్రజా వ్యతిరేక బడ్జెట్

వామపక్షాల విమర్శ

ప్రజాశక్తి-కోవూరు: ఆలిండియా వామపక్ష పార్టీల పిలుపుమేరకు కోవూరు మండల కేంద్రమైన బజార్ సెంటర్లో సిపిఎం కార్యకర్తలు గురువారం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతులను తగలబెట్టి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శేషయ్య మాట్లాడుతూ 2025లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే విధంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై జీఎస్టీల పేరుతో వేలకోట్లు రూపాయలు వసూలు చేసి సామాన్యులకు విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయ సబ్సిడీలపై తగ్గించి వేసిందన్నారు. ఈ బడ్జెట్ చూస్తుంటే కాకులను కొట్టి కార్పొరేట్ గద్దలను మేపుతున్నట్లు ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు గండవరపు బుజ్జయ్య, ఎం.సుబ్బారావు, యు.వి.రమణయ్య, సర్దార్, రామయ్య, ప్రసాద్, పెద్దబ్బయ్య, అప్రోజ్, చాన్‌బాషా, విజయ్, సురేష్, రమేష్, కాలేషా, హరి, పాతిమా, తదితరులు పాల్గొన్నారు.


కోవూరులో

ప్రజాశక్తి-నెల్లూరు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరి తిరుపాలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో, విద్య, వైద్య రంగాలకు నిధులు తగ్గించారన్నారు. ఉపాధి హామీ పనులకు నిధులు తగ్గించి ప్రజల కు కొనుగోలు శక్తి లేకుండా చేశారని, రైతులకు కనీసం మద్దతు ధర చట్టాన్ని చేయలేదన్నారు. ఈ బడ్జెట్‌ను సవరించి అన్ని తరగతుల ప్రజలకు న్యాయం జరిగేలా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, మండల కమిటీ నాయకులు ఎం. రమణ, ఎడవల్లి రమణయ్య, పర్చూరు ప్రభాకర్, బాలు, ఆదిశేషయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, అనిల్, శ్రీపతి వెంకయ్య, గుంటి నాగరాజు, పలికిల రమ ణయ్య, శ్రీపతి దయాకర్, ఎస్‌కె అమీర్ బాషా, బద్దిపూడి వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.


నెల్లూరు రూరల్‌లో

ప్రజాశక్తి-జలదంకి: మండలంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను వ్యతిరేఖిస్తు గురువారం వామపక్ష పార్టీలు ప్లే కార్డులతో తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ సంపన్నలకు కార్పొరేట్‌లకు దోచి పెట్టే విధంగా ఉందన్నారు. ఈ బడ్జెట్ లో అదికారపక్షం ప్రతి పక్షం స్పందించక పోవడం విచిత్రంగా ఉందన్నారు కేంద్ర ప్రభుత్వం వెంటనే బడ్జెట్ ను సవరించి పేదలకు ఉపయోగ పడేలా చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబు, సిపిఎం నాయకులు రావి మాల్యాద్రి, ఆంథోనిబాబు పాల్గొన్నారు.


జలదంకిలో

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-కోవూరు

:కోవూరు మండలం, రామన్నపాలెం జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున వైజాగ్ నుంచి బెంగళూరుకు 27 మంది ప్రయాణికులతో వెళ్తున్న నవయుగ ట్రావెల్స్ బస్సు రహదారి పక్కనే ఉన్న జయ ఫిల్లింగ్ స్టేషన్లోకి దూసుకెళ్లి పెట్రోల్ పంపును ధ్వంసం చేసింది. ఈ సమయంలో ట్రావెల్ బస్సు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.. ప్రమాదం జరిగిన సమయంలో పెట్రోల్ లీక్ కాకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. బస్సు డ్రైవర్ అతివేగంలో నిద్రమత్తులో ఉండడంతో వేగాన్ని అదుపు చేయలేకపోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ తెలిపారు. 'ఈ మేరకు బస్సును పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హైస్కూల్లో జెడ్‌పి చైర్మన్ పరిశీలన

ప్రజాశక్తి-సంగం: స్థానిక జెడ్‌పి హైస్కూల్‌ను జెడ్‌పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ సందర్శించారు. పాఠశాలలో విద్యాబోధన తీరు గురించి ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులకు విజయ దీపిక పుస్తకాలను అందజేసి పరీక్షలను విజయ వంతంగా రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు. సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసు కుంటా మని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షాలెట్, ఎంఇఒ మల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలపై అవగాహన

ప్రజాశక్తి-సంగం: స్థానిక కెనరా బ్యాంక్ అధికారులు బ్యాంక్ సేవల పై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. బ్యాంక్ మేనేజర్ శివ, తిరుపతి, నెల్లూరు బ్యాంక్ అధికారులు ఇంటింటికి తిరిగి ప్రజలకు బ్యాంక్ అందిస్తున్న సేవలు గురించి వివరిస్తూ వారికి బ్యాంక్ కరపత్రాలు, క్యాలెండర్‌ను అందించారు. కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చెత్త బుట్టలు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి

:మండల పరిధిలోని శకునాలపల్లిలో తడి, పొడి చెత్త బుట్టలను సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి, పంచాయతీ కార్యదర్శి షేక్ కరిముల్లా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురువారం సర్పంచ్ కల్లూరి మాట్లా డుతూ పంచాయతీ లోని ప్రతి గ్రామాల్లోని వ్యర్థ పదార్థాలను సేకరించి చెత్త సంపద కేంద్రాలకు తరలించి, వర్మీ కంపోస్టు ఎరు వులు తయారు సిబ్బంది కృషిచేయాలని తెలిపారు.



నినాదాలు చేస్తున్న అధికారులు

ఎల్ఐసిలో గంటపాటు సమ్మె

ప్రజాశక్తి-కావలి

కావలి జీవిత బీమా సంస్థలో పనిచేసే క్లాస్3,4ఉద్యోగులు గురువారం భోజన విరామ సమయానికి గంట పాటు వాక్ ఔట్ సమ్మె చేపట్టారు. క్లాస్ 3,4లో రిక్రూట్‌మెంట్,ఎ.ఐ.ఐ.ఈ.ఏ.కు రెకగ్నిషన్ ఇవ్వాలని నినాదాలు చేశారు. కేంద్ర ఎన్. డి.ఏ.ప్రభుత్వం ఎల్ ఐ సి లో 100 శాతం విదేశీ పెట్టుబడులు అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ బీమా రంగ ఉద్యోగుల పోరాటాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ఐసిఇయు కావలి అధ్యక్షులు కా.సి హెచ్.ఫణింద్ర కుమార్, కార్యదర్శి సాయినాథ్ సింగ్ సభ్యులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి-కోవూరు: మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం మెడికవర్ ఆస్పత్రి, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల సామాజిక సేవా కార్యక్రమాల్లో అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ విభాగం సభ్యులు, విద్యార్థులు ఉన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

తాగునీటికి రూ.7వేల కోట్లు కేటాయించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: జిల్లాలో అత్యంత వెనుకబడిన మెట్ట ప్రాంతాన్ని సాగు, తాగునీరుకు సీతారాం సాగర్ పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ నిర్మాణం కు బడ్జెట్లో రూ.7వేల కోట్లు కేటాయించాలని సీతారాం సాగర్ సాధన కమిటీ సిపిఎం, జన విజ్ఞాన వేదిక, ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వివిధ రకాల ప్రజా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జె వి వి, సీతారాం సాగర్ సాధన కమిటీ, ఎం ఆర్ పి ఎస్ దస్తగిరి అహ్మద్ రామిరెడ్డి, కాకు వెంకటయ్య, బాల గురవయ్య పలువురు నాయకులు మాట్లాడారు. పెద్దిరెడ్డిపల్లి, సీతారాంసాగర్, వెలుగొండ ప్రాజెక్టులను త్వరతగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ రకాల ప్రజా సంఘ నాయకులు, రైతులు, పలు పంచాయతీల ప్రజలు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట :మండలంలోని బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల కోసం మంజూరు చేసుకున్న వారి ధ్రువ పత్రాలను బ్యాంక్ అధికారుల సమక్షంలో మండల పరిషత్ సిబ్బంది సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి పి . ప్రసన్న కుమారి మాట్లాడుతూ మండలానికి సంబంధించిన 150 దరఖాస్తులకు గాను, కెనరా బ్యాంక్ ఎఎస్‌పేట పరిధిలో 93 మంది, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వాసిలి పరిధిలో 9 మంది, యూనియన్ బ్యాంక్ ఆత్మకూర్ వారి పరిధిలో 17 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారు. కార్యక్ర మంలో కెనరా బ్యాంక్ ఎఎస్‌పేట మేనేజర్ వెంకటేశ్వరరావు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వాసిలి మేనేజర్ నాగేంద్ర, యూనియన్ బ్యాంక్ ఆత్మకూర్ మేనేజర్ కిరణ్, మండల సిబ్బంది పాల్గొన్నారు.

విశిష్ట గుర్తింపు కార్డును పొందాలి

ప్రజాశక్తి-ఉలవపాడు: వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునికీకరణ కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకె ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార తరహాలో అందజేస్తుందని మండల వ్యవసాయ అధికారిని తిరుమల జ్యోతి తెలిపారు. మండల పరిధిలో రైతులందరూ రైతు సేవ కేంద్రం వద్దకు ఆధార్ కార్డు ఆధార్ లింక్ ఫోన్ నెంబర్ తీసుకొని వెళ్లాలని తెలిపారు. ప్రచారంలో విశిష్ట గుర్తింపు కార్డ ప్రతి రైతుకు ప్రభుత్వం నుండి వచ్చే రైతులు అందుతా యని తెలిపారు ఈనెల2 4వ తేదీ రాబోవు పిఎం కిసాన్19వ విడత పైకం ఖాతాలో జమ అవుతాయని పేర్కొన్నారు. ప్రతి రైతూ తప్పనిసరిగా 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు కార్డును పొందవలెను తెలిపారు.

జ్ఞాన జ్యోతి కార్యక్రమంపై శిక్షణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలంలోని ఏఎస్ పేట గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్ఞాన జ్యోతి కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను మెరుగ్గా అందిం చాల న్నారు. ప్రభుత్వం త్వరలో చేయనున్న మార్పులు కనుగు ణంగా అంగన్వాడి కార్యకర్తలు వ్యవహరిం చాలన్న ఉద్దేశంతో ఎఫ్ ఎల్ న్ 120 రోజుల సర్టిఫికెట్ కోర్సుకు, రెండు విడత లలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో మండలంలోని మొత్తం 52 మంది అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఆకస్మికంగా కె ఆర్ పి అంది సురేష్ కుమార్ తనిఖీ చేసి, సంతృప్తి వ్యక్తం చేశారు.



క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి.: జనసేన పార్టీ కావలినియోజకవర్గ కార్యాలయంలో గురువారం "ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏపీ కట్వా)" క్యాలెండర్ ను జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏపీ కట్వా) సభ్యుల అందరూ అత్యంత ఆప్తులని, వారు చేస్తున్న టీచింగ్ వృత్తి ఎంతో మందిని విద్యావం తులను చేసింద న్నారు. కార్యక్రమలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా ". జి. శివ, నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి హజరతయ్య, సానం కృష్ణ, పర్వతరెడ్డి వెంకట నాగ సుధాకర్, తిరుమలశెట్టి లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-కావలి: విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇటీవల విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాలలో కావలి పట్టణంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు బి.స్.సి/బి.కాం /బి.ఏ/బి.సి.ఏ కోర్సుల లోనే అన్ని గ్రూపులలో యూనివర్సిటీ స్థాయి లో ఉత్తమ మార్కులను పట్టణ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించి టాపర్స్ గా నిలిచారు.


మాట్లాడుతున్న ఎస్ఐ రంగనాథ్‌గౌడ్

తల్లి మందలించిందని పారిపోయిన బాలుడు

ప్రజాశక్తి-కోవూరు :చక్కగా చదువుకోవాలని తల్లి మందలించడంతో ఈ నేపథ్యంలో కుమారుడు ఇంటి నుంచి పారిపోయి రైల్వే స్టేషన్లో తిరుగాడుతున్న విషయాన్ని కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ పరిశీలించి ఆ బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన కోవూరు పోలీసే స్టేషన్లో గురువారం చోటు చేసుకుంది. నెల్లూరులోని బాలాజీనగర్ ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ 6వ తరగతి చదువు తున్నాడు. ఈ మేరకు బుధవారం రాత్రి చక్కగా చదువుకోవాలని తల్లి మందలించడంతో దానికి బాధ పడిన చంద్రశేఖర్ ఇంటి నుంచి పారిపోయి వచ్చి కోవూరు రైల్వే స్టేషన్లో తిరుగాడుతున్నాడు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ ఆ బాలుడిని తీసుకుని వచ్చి గురువారం తల్లిదండ్రులు ప్రసాద్, నరసమ్మలకు అప్పగించారు. ఈ సందర్భంగా చక్కగా చదువు కోవాలని చంద్రశేఖరుకు కోవూరు ఎస్ఐ సూచించారు.

ఆట పాటలతో కూడిన విద్యనందించాలి

ప్రజాశక్తి-కోవూరు అంగన్వాడీ కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్య ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఐసీడీఎస్ ఏసీడీపీఓ శారద అన్నారు. కోవూరులోని బీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో అంగన్వాడీ కార్యకర్తలకు జరుగుతున్న జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతుల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కేంద్రానికి వచ్చే చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్య వారికి బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ శిక్షణా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ కేంద్రాలను ఆదర్శ అంగన్వాడీ కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నారు.